# వల

కర్లపాలెం హనుమంతరావు

శారద ఆ టైములో రావటం ఆశ్చర్యం అనిపించింది.

ఇంట్లో ఎవరూలేరు. సుమతి కాలేజీకి వెళ్ళిపోయింది. రఘు ప్రొద్దున్నే డ్యూటీకి వెళ్ళిపోయాడు. తను చేసేది ఆలిండియా రేడియోలో ఉద్యోగం.

నేనూ ఆఫీసుకుపోయే హడావుడిలో వున్నాను. "దేమిటమ్మా! ఈవేళప్పుడొచ్చావు?" అనడిగాను భోజనానికి కూర్చోబోతూ.

తను మాట్లాడలేదు. తలొంచుకుని కూర్చుందక్కడే వున్న కుర్చీలో. మాటిమాటికీ కళ్ళు తుడుచుకోవటం మాత్రం గమనించాను.

విషయమేదో సీరియస్సే!

రెండు నిముషాలు వెక్కిళ్ళుపెట్టి తనే చెప్పింది చిన్నగా 'వాడీమధ్య ఆడపిల్లలతో తిరుగుతున్నాడ న్నయ్యా!"

"వాడంటే.. ఎవడూ?"

"మురళి."

మురళి నా మేనల్లుడు. కంప్యూటరింజనీరింగు ఫైనలియర్లో వున్నాడు. మనిషి మంచి చురుకు. కారెక్టరు కూడా మంచిదేనే. మరిదేంటీ? కన్నతల్లే ఇట్లా చెబుతుంది!

"విషయమేంటో వివరంగా చెప్పు. నాకవతల ఆఫీసు టైము కూడా అయిపోతుంది" అన్నాను బట్టలు మార్చుకుని వచ్చి శారద ఎదురుగా కూర్చుని.

"ఈ టైములో అయితే ఇంట్లో ఎవరూ వుండరని తెలిసే వచ్చానురా. మరీ లేటనుకుంటే ఒక గంట పర్మిషన్ తీసుకోరాదూ. ప్లీజ్.. నాకోసం.. నీకు కాక పోతే ఇంకెవరికి చెప్పుకోవాలీబాధ" అంటూ మళ్ళీ కళ్ళ నీళ్ళు పెట్టుకుంది. ఆఫీసుకు ఫోన్‌చేసి వచ్చి కూర్చున్నాను. ఇప్పుడు చెప్పు మురళి మీద నీకెం దుకు డౌటొచ్చిందసలు?"

"ప్రొద్దున వాడిరూములో పుస్తకాలు సర్దుతుంటే ఇవి దొరికాయన్నయ్యా!" పింక్ కలర్ కవరొకటి అందించింది. విప్పి చూస్తే అందులో ఒక వుత్తరం, ఫోటో. ఫోటో వెనక 'ప్రేమతో నీ శశి' అని రాసి వుంది. ఉత్తరం శశి రాసిందే. అందులో అంతా లేటెస్ట్ శృంగారం ఒలకబోసి వుంది.

"ఎవరీ శశి?" అనడిగాను.

"నాకూ తెలీదు. వుత్తరంలో అడ్రసుందిగా. ఒకసా రెళ్ళి వాయించి వద్దామనుకుంటున్నా... నువ్వు తోడురావాలి. అందుకోసమే వచ్చా." అంది శారద.

"బావగారికేమీ చెప్పలేదా?"

"చెప్పాలనే చూశా. పట్టించుకొంటేగా.. ఎంతసేప టికి తనూ, తన హాస్పిటల్.. ఈకాలంలో ఇవన్నీ మామూలే. అని కొట్టిపారేస్తున్నారు."

"అదీ ఒకరకంగా నిజమేనేమో. నువ్వొరికే మురళీ మీద అపోహపడుతున్నావేమో!"

"కొన్ని రోజులుగా మురళీలో చాలా మార్పు వచ్చిందన్నయ్యా. ఇంటిపట్టునే వుండటంలేదు సరిగ్గా. వున్నంతసేపు ఆ గదిలో మగ్గుతున్నాడు. ఎప్పుడూ ఎవరికో ఫోన్స్ చేస్తుంటాడు. ఫోన్లు వస్తుంటాయి. ఫోన్లతోనే కాలమంతా గడిచిపో తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గింది. ఇట్లాగయితే కెరీ రేంకాను? ఏమయినా అడిగితే వూరికే కస్సుబుస్సు మంటున్నాడు. చెల్లి ప్రీతితో ఎంతో క్లోజ్‌గా వుండే వాడు. ఇప్పుడు దాని పొడే గిట్టటంలేదు. డబ్బు కూడా బాగా ఖర్చుపెట్టేస్తున్నాడు. రాత్రిళ్ళు బాగా లేటుగా ఇంటికొస్తున్నాడు. ఒక్కొక్కసారైతే వాళ్ళ నాన్నగారికన్నా లేటుగా వస్తున్నాడు. అయినా ఆయన ఏమీ అడగటంలేదు. నాకే పట్టిందంతా!"

"ఈకాలంలో కుర్ర సజ్జంతా అంతేనమ్మాయ్. రఘుగాడిదీ అదే వరస. వాడు కాలేజీలో వున్న ప్పుడు వాళ్ళమ్మ కూడా నీకులాగే బెంబేలు పడిపో యిందప్పుడు. తరువాత అంతా దానంతట అదే సర్దుకుందనుకో. ఇదీ అంతేనేమో."

"ముందు నేనూ అట్లాగే అనుకొన్నానన్నయ్యా! కానీ ఇట్లాంటివన్నీ చూస్తుంటే మనసెట్లా వూరుకుం టుంది చెప్పు? ఈ వుత్తరమొక్కటే అయితే ఫరవా లేదు." అని కొద్దిగా తటపటాయించి ... చ్చింది. ఖర్మ.. వాడిని కన్నందుకు ... చాలి కాబోలు... ఇప్పుడు కాదు ... చేసుకో. నేను పోయిన తరువాత" అంది

అప్పటికే ఆమె ముఖం ఎర్రబడింది ... భారంతో.

అర్థమయింది, అది నిరోధ్ పాకెట్టు.

"ఇది మురళీగాడి టేబుల్ డ్రాయర్‌ ... ప్రొద్దున. ఉండలేక నీదగ్గరికి పరుగెత్తుకొ ..." అని ఏడుస్తుంది శారద.

"మురళీగాడు చాలాదూరం వెళ్ళి ... ఆందోళన అర్థమయింది. బావగారేమీ ... పోవటమే ఆశ్చర్యంగా వుంది. చెల్లెలి ... ఆదుకోవటం అన్నగా నా బాధ్యత.

"రెండురోజుల్లో మేటర్ నేను సెటిల్ చేస్తా ... నువ్వొరికే బాధపడమాకు."

"ఆ ఆశతోనే ఇక్కడికొచ్చాన న్నయ్యా" అని నిల బడింది శారద.



శారదను వాళ్ళింట్లో డ్రాప్‌చేసి నేనాఫీసుకు వెళ్ళి పోయాను.

సుబ్రహ్మణ్యమనీ నా బాల్యస్నేహితుడు. నాకు ఆప్తమిత్రుడు. కమర్షియల్ ఆర్ట్ లైన్లో వున్నాడు. సాయంత్రం అతన్ని కూర్చోబెట్టి అంతా వివరంగా చెప్పి సలహా అడిగాను. రెండు నిముషాలు ఆలోచించి, "రేపాదివారం మనిద్దరం ఒకసారి ఆ అడ్రసుకు వెళ్ళి వద్దాం" అన్నాడు.

ఉత్తరంలోని అడ్రసు కనుక్కోవటం చాలా కష్టమయింది. ఇల్లు ఒక సందులో వుంది. పెంకుటిల్లు. లోయర్ మిడిల్ క్లాస్ వాతావరణం. ఇంట్లో ఎవరెవరో వున్నారు. మేం వెళ్ళి కూర్చున్న పది నిముషాలగ్గానీ ఆ శశి అనే అమ్మాయి వూడిపడలేదు. మా ముందుకు రావటానికి శ్రద్ధగా అలంకరణ చేసుకోటానికి ఆ టైము పట్టినట్లుంది. ఏమాటకామాటే. పిల్ల బాగుంది. మురళిలాంటి వయసులోవున్న కుర్రాళ్ళు ఆకర్షణలో పడటంలో ఆశ్చర్యం లేదని పించింది ఆ అమ్మాయి చొరవచూస్తే.



"మీ మురళిని చూస్తుంటే నాకు జలసీగా వుంది గురూ" అన్నాడు సుబ్రహ్మణ్యం చిన్నగా, ఆ పిల్ల కాఫీలకోసం లోపలికి పోయినప్పుడు.

"నీబొంద. ముందు వచ్చిన పని చూడు" అని నేనే సున్నితంగా మందలించాను.

"నేను టీ.వీ.కి ఒక సీరియల్ చేస్తున్నాను. అందులో హీరోయిన్ రోల్‌కు మీరయితే బాగుంటుందనిపించింది" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"మీరు నన్నెక్కడ చూశారు?" అనడిగిందా అమ్మాయి ఆశ్చర్యంగా.

"డాక్టర్ కరుణాకర్‌గారి హాస్పిటల్లో. నేనక్కడ ట్రీట్‌మెంట్‌కు వచ్చినప్పుడు మిమ్మల్ని చూశాను. ఇతను నా పార్టనర్. రామచంద్రరావు. మిమ్మల్ని చూపించినట్లుంటుంది, మీరొప్పుకుంటే టర్మ్స్ మాట్లాడుకోటానికి వీలుంటుందని వెంటబెట్టుకొచ్చాను. మీ అడ్రసు మాకు హాస్పిటల్లోనే ఇచ్చారు."

సుబ్రహ్మణ్యం వడుపుగా విసిరిన వలలో టక్కుమని పడింది చేప.

"మీ టర్మ్స్ ఏమిటో చెప్పండి" అంది కుతూహలంగా.

"మీ పెద్దవాళ్ళని కూడా పిలవండి. మాట్లాడుకుందాం" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"అక్కర్లేదులెండి. నేనేం చేసినా మా అమ్మా, నాన్నా కాదనరు. నిజానికి నాకు నాలుగురాళ్ళెక్కువ వస్తేనే వాళ్ళు సంతోషపడతారు. ఎలా వచ్చినయని కూడా అడగరు" అందామె.

అక్కడే ఒక మంచంలో పడుకొని వున్నాడా పిల్ల తండ్రి. ఏదో రోగంలాగుంది. వూరికే దగ్గుతున్నాడు. కాఫీ గ్లాసులు తీసుకెళ్ళటానికి వచ్చింది తల్లి.

పూర్తిగా కూతురు చెప్పుచేతల్లో వున్నట్లుందామె అక్కడ తహతహలాడుతూ తిరిగే తీరు చూస్తుంటే. ఒకరకంగా 'శశి' పూర్తిగా స్వతంత్రురాలు.

"మీరు హాస్పిటల్లో చేసే నర్సు వుద్యోగానికి కొంతకాలం సెలవు పెట్టాల్సివస్తుంది" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"నోప్రాబ్లం."

"డాక్టరుగారు ఒప్పుకుంటారా!"

"ఒప్పుకుంటారు సాధారణంగా. ఒప్పుకోకపోతే నేనా జాబ్‌ని రిజైన్ చెయ్యటానికైనా రెడీనే" అందామె దృఢంగా.

"బంగారంలాంటి వుద్యోగం వదులుకోవటమెందుకు? లీవు తీసుకోండి. సరిపోతుంది."

"ఇలాంటి వుద్యోగాలు వస్తూ వుంటాయి. పోతూ వుంటాయి సార్. ఇది నా మొదటి వుద్యోగం కాదు. ఇదే నా ఆఖరి ఉద్యోగం కాదు. నాకు కెరీర్ ముఖ్యం."

కెరీర్‌కోసం ఏమయినా చేసేవాళ్ళ తెగువ స్పష్టంగా కనిపిస్తూనే వుంది. సుఖంకో
అంతస్తుకోసం ఎంతకయినా తెగిస్తున్నది
మురళి లాంటి హోదాగల కుర్రాడికి వల

మళ్ళీ ఆదివారం కలుస్తామని చెప్పి వచ్చే
సుబ్రహ్మణ్యానికి నిజంగానే టీ.వీ. ఎపిసో
ఆలోచన వుందని అప్పుడు తెలిసింది. "శశి
గానే బుక్ చేద్దామనుకుంటున్నానురా."
బైటికొచ్చిన తరువాత.

"షూటింగ్ కోసం రెండు నెలలు బైట
క్కడో తిరగాలి. ఈలోపున ఆ పిల్ల మీ
పూర్తిగా మర్చిపోతుంది. నాది గ్యారంటీ
హామీ ఇచ్చాడు.

ఈ చల్లని కబురు శారద చెవిలో వేశాను.

"ఈ రెండు నెలలూ మురళిని బాగా క్లోజ్
చెయ్యి. వాడు మళ్ళీ మనుషుల్లో పడేటట్లు
బాధ్యత నీదే. ఆ పిల్ల కాంటాక్ట్‌లో వుం
చూసే పూచీ సుబ్రహ్మణ్యానిది. అలాగని
హామీ ఇచ్చాడు కూడా" అన్నాను.

"సుబ్రహ్మణ్యంగారికి నా తరఫున చెప్పరా" అంది శారద సంతోషంగా.

సుబ్రహ్మణ్యం షూటింగ్ మొదలుపెట్టాడు
రోజుల నుండి వాళ్ళు అరకులోయలో వు
ఒకరోజు వాడి నుండి ఒక కవరొచ్చింది.
చూస్తే వాడి ఉత్తరంతోపాటు కొన్ని కాగితా

"శశి దొరకటం నిజంగా చాలా అదృష్టంరా
ఏక్ట్ చేస్తుంది. మీ బావగారి హాస్పిటల్ని
మర్చిపోయింది. నిజంగా మీ బావగారికి
దీంతోపాటే పంపించిన లవ్ లెటర్లు చూ
తెలుస్తుందంతా. అడిగితే శశే ఇచ్చేసింది వు
ఇప్పుడు నేనేమడిగినా ఇచ్చేసే నిషాలో
ఇవి ఈ అమ్మాయి దగ్గరుండటం మంచిది
తీసుకుని పంపిస్తున్నా."

అవన్నీ ప్రేమలేఖలు లాంటి ఉత్తరాలు
మురళి వ్రాసినవి కావు. మురళి తండ్రి డాక్ట
ణాకర్ రాసినవి. పేరు లేకపోయినా దస్తూరీ
ట్టొచ్చు. తన దగ్గిర పనిచేసే నర్సును ప్రేమ
లోబరుచుకోవాలని ప్రయత్నం. కెరీర్ కోస
కైనా తెగించే ఆ అమ్మాయి...

'పాపం శారద!' అనిపించింది నాకా క్షణం

"ఈ సంగతి అమ్మకు ఎలా చెప్పాలో తెలీ
నా రూములో దొంగ వుత్తరం రాసి అమ్మక
టట్లు చేశాను మామయ్యా... అమ్మకు
ఎట్లాగూ వూరుకోదు. ఏదో ఒకరకంగా ఆ
వెళ్ళగొట్టే దాకా నిద్రపోదని నాకు తెలుసు
ఇట్లా చేశాను" అన్నాడు మురళి విడిగా నే
పించి అడిగినప్పుడు.

"ఈ సంగతి మీ అమ్మకు తెలిస్తే..."

"ఏడుస్తుంది. అమ్మ అట్లా ఏడవకూడ
ఇదంతా చేసింది. ప్రాబ్లం సాల్వ్‌డ్" అని నవ్వే
మురళి.